



International's
తీర్పు
A
Jothee International's
THE JUDGEMENT
PRODUCED & DIRECTED BY: U. VISWESWAR ROW
International's
THE JUDGEMENT
PRODUCED & DIRECTED BY: U. VISWESWAR ROW
International's
U. VISWESW







ఏమిటీ తీర్పు?

మా వూహాపథంలో నిర్మితమైన
ఒక న్యాయస్థానంలో
చనిపోయిన కొందరు ముద్దాయిలు
చనిపోతూ బ్రతుకుతున్న కొందరు సాక్షులు
ప్రస్తుత పరిస్థితుల్లో
మనమంతా గొప్పగా చెప్పుకుంటున్న
మన నాగరికతా సమాజంలో
వారంతా ఎలా జీవించింది
ఎలా జీవిస్తున్నది
విచారణ జరిపిన మీదట
న్యాయమూర్తులు యివ్వగలిగిన తీర్పే
మా తీర్పు



రచన : యు. విశ్వేశ్వరరావు, బి.ఎస్‌సి.
పాడినవారు: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం అండ్ పార్టీ

Good night to you mid-night !
Good Night to you mid-night !

Thirty-first December — Go ... go
December thirty-first — Go ... go
Go ... go ... go ... go ...
Go ... away !

Farewell to you Good old year
Welcome to you fresh new-year
Fresh New Year !

Happy birth day to you new year !
Happy birth day to you new year !

పాత సంవత్సరం పోయింది
క్రొత్త సంవత్సరం వచ్చింది
పాతకు పాతర వేద్దాం
క్రొత్తకి జాతర చేద్దాం

రచన : యు. విశ్వేశ్వరరావు, బి.ఎస్‌సి.
పాడినవారు: ఎస్. జానకి

చీకటంతా మేసి ఊరు నిదరోయింది
ఆ కారు చీకటిని ఊరు నెమరేసింది
ఆ మత్తు నెమరులో అరకంటి నిదురలో
నను చూసి నవ్వింది మాటు మణిగిన ఊరు

నడిరేయి జాములో కారు చీకట్లలో
కలలెన్నొ చూశాను కళ్లార నేను
ఆ కలలన్ని చీకటిని వెలుగు చేస్తుంటె
తెల్లవారిందనీ మేలుకున్నాను
వెలుగు వచ్చిందనీ లేచిపోయాను

మాటు వేసిన కలలు కాటు వేశాయి
కాటు వేసిన కలలు కసి తీర్చుకున్నాయి
లేచి పోయిన కలత కొలతగా మిగిలింది

కొలతకందని బ్రతుకు నలిగిపోయింది
నలిగిపోయిన బ్రతుకు జారిపోయింది
జారిపోయిన బ్రతుకు ఆరిపోయింది...

రచన : యు. విశ్వేశ్వరరావు, బి.యస్‌సి.
పాడినవారు: పి. సుశీల


విభాతవేళా శుభానిలంలో
సహోదరీ నీ వివాహమని
సమస్త లోకం పలికిందీ—

ప్రభువును చూచిన ప్రభాతవేళ
విశాలి హృదిలో ప్రశాంత రాగం మ్రోగింది

ప్రభాత సమయపు ప్రశాంతి నిదిలో
విలాస పథముల ప్రమోద సంపద వెలసింది

లీలా విలాస మహోత్సవంలో
దేవుని చూసిన దేవేరి మది
పవిత్ర గానం చేసింది
పవిత్ర గీతం పాడింది

విభాత వేళ శుభానిలంలో
సహోదరీ నీ వివాహమని
సమస్త లోకం పలికింది . . .





రచన : యు. విశ్వేశ్వరరావు, బి.యస్‌సి.
పాడినవారు: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం-కోరస్



అమ్మా ! అమ్మా !
ఏ లోకపు దేవతవమ్మా
నరజాతికే నవజీవనమమ్మా
దేవుని చదరంగంలో
నాగరికత కొలతలు తెలియని
ఈ జీవితాల పొలిమేరలలో

ఆశలు లేని తన అశాంతినికేతనంలో
ఆపేక్షల కౌగిట తన నమ్మకాలు అమ్ముకుని
అంతిమ యాత్రలో
ఈ లోకపు సరిహద్దులు దాటిన
నిర్జీవ సౌందర్యానికి
నిప్పులు మోసిన దేవీ
ఏ లోకపు దేవతవమ్మా
నరజాతికే నవజీవనమమ్మా—

కుళ్లిన యీ సమాజ సనాతన
ఛాందసులకు
కావాలీ యిది గుణపాఠం
కారు నల్లని మా చీకటి హృదయాలకు
కావాలీ యిది కాంతి రేఖ

రచన : యు. విశ్వేశ్వరరావు, బి.యస్‌సి.
పాడినవారు: ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

సీతమ్మ చచ్చింది ద్రౌపది చచ్చింది
సీతమ్మ బ్రతికింది ద్రౌపదీ బ్రతికింది
సీతమ్మ తల్లిపై అపవాదు వేశారు
ద్రౌపదీ దేవినే రచ్చకీడ్చారు

అగ్నిలో దూకింది ఆనాటి సీతమ్మ
అగ్నిదేవుడు చూసి అదిరిపోయాడు
ఆ తల్లినే చూసి గజగజా వణికాడు
సీతమ్మ తల్లినీ బ్రతికించుకున్నాడు—

కౌరవ మహారాజు కక్ష పట్టాడు
ద్రౌపదీ దేవికి వలువలే వలిచారు
ఆ దేవి ద్రౌపది కేక వేసింది
అన్నయ్య కృష్ణయ్య ఆదుకున్నాడు

ఈ నాటి సీతపై అపవాదు వేశారు
ఈ నాటి ద్రౌపదిని వీధికీడ్చారు

దిక్కులేని సీత గుడిసె కెళ్లింది
కిరసనాయిలు పోసి నిప్పు పెట్టింది
ఆ మంటలో దూకి చచ్చిపోయింది—


నరరూప రాక్షసులు నలుగురూ చేరి
నగ్నంగ ద్రౌపదిని నలిపివేశారు
కుళ్లి కుళ్లి ఏడ్చి కన్నుమూసింది


ఆనాటి సీతకు రాముడే దేవుడూ
ఆనాటి ద్రౌపదికి అన్నయ్య దేవుడు

ఈనాటి సీతకు రాముడే లేడు
ఈనాటి ద్రౌపదికి అన్నలే లేరు

ఆనాటి సీతమ్మ ఆనాటి ద్రౌపది
అప్పుడూ బ్రతికారు యిప్పుడూ బ్రతికారు


ఈనాటి సీతమ్మ ఈనాటి ద్రౌపది
యిప్పుడూ చచ్చారు ఎప్పుడూ చస్తారు!





Technicians:

Story	: Mrs. PADMINI RAJAN
Screenplay	: VISWESWAR ROW & SRI SRI
Dialogues	: SRI SRI & VISWESWAR ROW
Songs	: VISWESWAR ROW
Art	: VISWESWAR ROW
Dance	: MAHALINGAM
Photography	: MOHANKRISHNA
Music	: CHAKRAVARTHY
Editor	: HANUMANTHA RAO
Associate-Directors	: MOHAN & SUBBA RAO
PRODUCER & DIRECTOR	: **U. VISWESWAR ROW** B. Sc.





Artistes:

Padmasri N. T. RAMA RAO
Dr. PRABHAKARA REDDY
U. VISWESWAR ROW
PREMKUMAR
RANGA RAO
SURESHKUMAR
MANORANJAN
MUKKAMALA
DHOOLIPALA
PRASAD
BOSE
BENERJEE
KRISHNAMURTHY
SUBBARAO
B. K. VISWESWAR ROW
SAVITHRI GANESH
SUJATHA BHAGATH
SYAMALA
SANGEETHA
KRISHNAJI




International's
తీర్పు
A
THE JUDGEMENT
PRODUCED & DIRECTED BY: U. VISWESWAR ROW